క్లుప్తంగా

103 మందికి వైద్య పరీక్షలు



మందులు అందజేస్తున్న నగేశ్‌గౌడ్

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని విశ్వనాథపల్లిలో అతిథి ఆసుపత్రి సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 103 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండీ నగేశ్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందేలా చూసేందుకే ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగారావు, మాజీ వార్డు సభ్యులు రవి, రాజు, సత్తయ్య, మహేశ్, వైద్యులు రాజు, మార్కెటింగ్ మేనేజర్ కల్యాణ్, సిబ్బంది సాయితేజ, నాయకులు బాలరాజు, కనకయ్య పాల్గొన్నారు.

తాటిచెట్లు నరికితే చర్యలు



నరికిన చెట్లను పరిశీలిస్తున్న ఎస్‌ఐ సురేశ్

కొమురవెల్లి(సిద్దిపేట): అనుమతి లేకుండా తాటిచెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్‌ఐ సురేశ్ హెచ్చరించారు. మండలంలోని రాంసాగర్ గ్రామంలో ఇటీవల తాటి చెట్లు నరికివేసిన ప్రాంతాన్ని ఆర్‌ఐ శ్రీనివాస్‌తో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఫిర్యాదు మేరకు చెట్లు నరికిన దాసరి రాజయ్యపై కేసు నమోదు చేశామన్నారు. స్వామిగౌడ్, నర్సింహులు, శ్రీనివాస్, గురవయ్య గౌడ్, రమేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల బహూకరణ



మాట్లాడుతున్న నర్సయ్య

గజ్వేల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. ఐడీబీఐ ప్రజ్ఞాపూర్‌శాఖ ఆధ్వర్యంలో సీఎస్‌ఆర్ ఫండ్ ద్వారా కోదండరామ్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు మంగళవారం బెంచీలను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో వసతుల కల్పనకు ఐడీబీఐ ముందుండు కురావడం అభినందనీయమన్నారు. ఆ బ్యాంకు మేనేజర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ తమ బ్యాంకు సీఎస్‌ఆర్ ఫండ్ ద్వారా వందలాది పాఠశాలలకు బెంచీలు, తాగునీటి వసతిని కల్పించిందన్నారు. ఎంఈఓ వై.కృష్ణ, హెచ్‌ఎం లలిత తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చూస్తాం



రికార్డులను పరిశీలిస్తున్న ప్రసాద్

బెజ్జంకి(సిద్దిపేట): రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని కరీంనగర్ మిషన్ భగీరథ డీఈ ప్రసాద్ తెలిపారు. మండలంలోని గాగిల్లాపూర్ పంచాయతీని మంగళవారం ఆయన సందర్శించారు. నీటి సరఫరాకు చెందిన రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రోజువారీగా ట్యాంకులోకి నీటి సరఫరా వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఈఈ రాంకుమార్, పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, స్థానికులు రవీందర్, తిరుపతి ఉన్నారు.

గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ గంగరాజ్

దుబ్బాకరూరల్: మండలంలోని ఆకారం గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్‌ఐ గంగరాజ్ ఆధ్వర్యంలో గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఇబ్బందిపెడితే 100కు డయల్ చేయాలని సూచించారు. హెచ్‌ఎం రమేశ్, సిబ్బంది కిషన్, మమత, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులేవీ?

- రెండేళ్లుగా నిలిచిన పంపిణీ
- ప్రైవేటు ఆస్పత్రులే దిక్కు
- నష్టపోతున్న పశువుల కాపరులు



మూగ జీవాలు

చిన్నకోడూరు(సిద్దిపేట): పశువుల్లో నట్టల నివారణ మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో దొరకడం లేదు. పశుపోషకులు ప్రైవేటు దుకాణాలలో కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. దీంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. రెండేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీ నిలిచిపోయింది. దీంతో వేలాది పశువులు నట్టల వ్యాధి బారిన ప డుతున్నాయి. ఎదుగుదల లోపించడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పశుపోషకులు వాపోతున్నారు.

డీ వార్మింగ్‌కు దూరం

జీవాల కడుపులోని పేగుల వెంట ఉండే పరాన్న జీవులు(నట్టలు) వాటి రక్తాన్ని తాగుతుంటాయి. దీంతో జీవాల ఎదుగుదల సరిగా ఉండదు. నట్టల నివారణ మందు తాగించడం ద్వారా నట్టలు చనిపోయి జీవాలు ఆరోగ్యంగా బలంగా ఎదుగుతాయి. గతంలో పశుసంవర్ధకశాఖ అధికారులు పాడి రైతులు, గొర్రెల కాపరుల వద్దకు వెళ్లి వారు పెంచుతున్న జీవాలకు నట్టల నివారణ మందులు వేసేవారు. అయితే రెండేళ్లుగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అటకెక్కించింది. ఫలితంగా పశుపోషకులే సొంతంగా కొని వారి జీవాలకు వేయించుకోవల్సిన పరిస్థితి నెలకొంది.

ఎదుగుదల లోపం

అందుకు ప్రభుత్వమే నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేసేది. ఆరు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు తాగించే వారు. రెండేళ్లుగా జీవాలకు మందులు తాగించడం లేదు.

మందులు ఇలా వేయాలి

- దూడ పుట్టిన ఏడు రోజుల్లోపే నట్టల నివారణ మందు వేయించాలి.
- గొర్రెలు, మేకలకు మూడు నుంచి నాలుగు నెలలకు ఒకసారి..
- పేడ పరీక్షలు చేసి గుడ్డు కనిపించినా నట్టల నివారణ మందు వేయాలి

రెండేళ్లుగా లేవు..



పశువుల్లో నట్టల నివారణ మందుల పంపిణీ రెండేళ్లుగా నిలిచిపోయింది. ఎవరైనా గొర్రె కాపరులు, పాడి రైతులు వస్తే వారికి మందులు సూచిస్తున్నాం. ఉన్నతాధికారులకు మందుల కోసం ప్రతిపాదనలు పంపిచాం. మందులు రాగానే పంపిణీ చేస్తాం.

– మంజుల, పశువైద్యురాలు

కాంగ్రెస్ అంటేనే మోసం

బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



చిన్నకోడూరు(సిద్దిపేట): పార్టీ జెండాను ఎగురవేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): కాంగ్రెస్ అంటేనే మోసకారి పార్టీ అని, అమలుకాని హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ మండిపడ్డారు. మండల పరిధిలోని అనంతసాగర్, చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర వలసవాదుల చేతిలో తెలంగాణ ప్రజలు నలిగిపోతున్న తరుణంలో కేసీఆర్ ఉద్యమం చేపట్టి 15 ఏళ్లుగా పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణా సాధించారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాగు, సాగునీరు అందించడానికి ప్రాజెక్టులు ప్రారంభించి, అనతికాలంలోనే పూర్తి చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, సాయిరాం, కనకరాజు, పాపయ్య, రవీందర్ రెడ్డి, బాపురెడ్డి పాల్గొన్నారు.

వేడుకగా జెండా పండుగ

నంగునూరు(సిద్దిపేట): బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ ఆధ్వర్యంలో కోనాయిపల్లి, తిమ్మాయిపల్లిలో మంగళవారం జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాయిపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. మండల సమన్వయ కర్త భూపేశ్, శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేశం, రాజు, కృష్ణారెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

చెరువులు నింపేందుకు కృషి

మద్దూరు(హుస్నాబాద్): తీవ్ర వర్షాబావ పరస్థితులు ఎదుర్కొంటున్న జనగామ, హనుమకొండ, సిద్దిపేట జిల్లాలలోని చెరువులను గోదావరి జలాలలతో నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని ఇరిగేషన్ హన్మకొండ డీఈ శ్రవణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొండపూర్ గ్రామ పరిధిలోని చెరువులను మంగళవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా గండిరామరం రిజర్వాయర్ వద్ద ప్రత్యేకంగా లిఫ్టును నిర్మించి పైపులైన్ ద్వారా జనగామ, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని చెరువులను నింపేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.

'స్థానిక' ఎన్నికలకు సన్నద్ధం కండి

మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



మాట్లాడుతున్న సతీశ్‌కుమార్

హుస్నాబాద్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలో బీఆర్‌ఎస్ మండల కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఎన్నికల్లో అందరికీ అవకాశాలు ఉంటాయిని, సమన్వయంతో పనిచేయాలని కోరారు. మహ్మదాపూర్ మాజీ ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డితో పాటు పలు గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాష తదితరులు పాల్గొన్నారు.

సూర్యనమస్కారాలతో ఆరోగ్యం



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శిశుమందిర్‌లో సంక్షేమ సిద్ధియోగ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక సూర్యనమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ సిద్ధియోగా జిల్లా అధ్యక్షుడు ప్రభుదాస్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సూర్యనమస్కారాలతో పాటు యోగా సాధనచేసి ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఆహార విధానంలో వచ్చిన మార్పులతో జబ్బుల బారిన పడుతున్నారని, వాటి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు వ్యాయామం అవసరమన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిమనోహర్, రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధి కత్తుల బాపురెడ్డి సూర్యనమస్కారాల ప్రాధాన్యాన్ని వివరించారు. యోగా ప్రతినిధులు కృష్ణమూర్తి, రవి కుమార్, రాములు, రాజు, రమేశ్, శ్రీనివాస్, సురేశ్, భాస్కర్, భిక్షపతి, శివ, దేవేందర్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, పద్మజ, రోజారమణి, శారద, లావణ్యరెడ్డి, వనజ తదితరులు పాల్గొన్నారు.

శిశుమందిర్ ఆధ్వర్యంలో..

నిర్వహించిన సూర్యనమస్కార యజ్ఞంలో 232 మంది విద్యార్థులు, 15మంది ఆచార్యుల కలిసి 25,752 సూర్య నమస్కారాలు నిర్వహించినట్లు హెచ్‌ఎం నరేశ్‌కుమార్ చెప్పారు. శిశుమందిర్‌లో ప్రతిరోజు ఉదయం ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్నామని, ఆరోగ్యాభిలాషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

తొగుట(దుబ్బాక)/హుస్నాబాద్‌రూరల్/కొండపాక(గజ్వేల్): గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు చలో హైదారాబాద్ కార్యక్రమానికి వెళ్లనీయకుండా మాజీ సర్పంచ్‌లను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టులు చేశారు. తొగుట మండలంలోని చందాపూర్, తుక్కాపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, లింగంపేట, కాన్గల్ గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేయడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించేంత వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించవద్దని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిక్కుడు చంద్రం, నర్సింహెలు యాదవ్, మంగ నర్సింహులు, చంద్రారెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు. అలాగే హుస్నాబాద్ మండలంలోని మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ మహేశ్ తెలిపారు. అరెస్టు అయినవారిలో పందిల్ల, పోతారం(ఎస్), రాములపల్లి, మడద, మాలపల్లి గ్రామాల మాజీ సర్పంచ్‌లు రమేశ్, బత్తిని సాయిలు, మధు, రాజేశ్వరి, మల్లయ్య ఉన్నారు. కొండపాకలో నాయకుడు కిష్టయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసనలు తెలుపనీయకుండా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదన్నారు.

టాలెంట్ టెస్ట్‌లతో ప్రతిభ మెరుగు

ఎంఈఓ నర్సయ్య



తొగుట(దుబ్బాక): విద్యార్థులతో ఎంఈఓ తదితరులు



బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

తొగుట(దుబ్బాక): విద్యార్థులు సైన్స్ టాలెంట్ టెస్టుల్లో పాల్గొని తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకోవాలని ఎంఈఓ నర్సయ్య సూచించారు. మండలంలోని గుడికందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి భౌతిక రసాయన ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలం నుంచి పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో రాణించారని గుర్తుచేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, నవీన్ కుమార్, కిష్టయ్య, హనుమారెడ్డి, లక్ష్మయ్య, గోవర్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

హుస్నాబాద్‌రూరల్: విద్యార్థులు పాఠశాల దశ నుంచే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్‌ఐ మహేశ్ పిలుపునిచ్చారు. పోతారం(ఎస్) ఉన్నత పాఠశాలలో ఉమ్మడి మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టిసారిస్తేనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. అక్కన్నపేట, హుస్నాబాద్ పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ప్రతిభ చూపి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ బండారి మనీల తెలిపారు. కార్యక్రమంలో అక్కన్నపేట ఎంఈఓ రంగానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండపాకలో..

కొండపాక(గజ్వేల్): కాంప్లెక్స్ హెచ్‌ఎంలు సముద్రాల శ్రీనివాస్, విఠల్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత బాలుర పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించేందుకు ఈ టెస్టులు దోహదపడుతాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.

ప్రతిభను వెలికి తీయడానికే

జగదేవ్‌పూర్(గజ్వేల్): విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడానికి టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల పాఠశాలలో మండస్థాయి టెస్టు నిర్వహించారు. వట్టిపల్లి పాఠశాలకు చెందిన కీర్తన ప్రథమ స్థానం, గొల్లపల్లి పాఠశాలకు చెందిన ప్రదీప్ ద్వితీయస్థానం, చాట్లపల్లి పాఠశాలకు చెందిన ప్రియాంక తృతీయస్థానంలో నిలిచారని ఆయన తెలపారు. ఉపాధ్యాయులు పరశురాం, బాల్‌రాజు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అభినందన



కేసీఆర్‌కు పుస్తకాలు అందిస్తున్న సుజాత

దుబ్బాక: లచ్చపేటకు చెందిన ప్రముఖ కవి, రచయిత్రి ఎర్రగుంట సుజాతను మాజీ సీఎం కేసీఆర్ అభినందించారు. మంగళవారం ఎర్రవెల్లిలోని ఫాంహౌజ్‌లో సుజాత ఆయనను కలిసి తాను రచించిన గుప్పెడు గుండెను తడితే, రెప్ప వెనుక స్వప్నం, తెలంగాణ సంక్షేమ పథకాలు ప్రగతి మాలిక, పలు కవితల పుస్తకాలతోపాటు స్వయంగా గీసిన కేసీఆర్ చిత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుజాతను కేసీఆర్ ప్రశంసించారు.

నోటిఫికేషన్ రద్దు చేయండి

హుస్నాబాద్: చౌటపల్లిలో నిర్మించ తలపెట్టిన ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రద్దుచేయాలని గ్రామస్తులు మంగళవారం ఆర్డీఓకు వినతి పత్రం ఇచ్చారు. భూములు ఇవ్వబోమని తేల్చి చెప్పారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



స్వాతి

దుబ్బాక: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రం విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎస్.స్వాతి డాక్టరేట్ పట్టా పొందారు. బయోడైవర్సిటీ ఆఫ్ సేక్రెడ్ గ్రోవ్స్ అండ్ ఇట్స్ సిగ్నిఫికెన్స్, ఎ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఉమ్మడి మెదక్ జిల్లాలోని పవిత్ర వనాల జీవవైవిధ్యంపై చేసిన పరిశోధనకు గాను శ్రీ జగదీష్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాలా రాజస్థాన్ యూనివర్సిటీ స్వాతికి డాక్టరేట్ ప్రదానం చేశారు. మంగళవారం ఆమెను ప్రిన్సిపాల్ భవాని, వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, రఘునందన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సునిత, వి.వెంకటేశ్, రాజశేఖర్, చందన తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

ధర్మారం విద్యార్థికి..



పట్టా అందుకుంటున్న వేణు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన విద్యార్థి వర్ద వేణు ఉస్మానియా యూనివర్శిటీలో పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ అందుకున్నాడు. అతడు ఉస్మానియా యూనివర్శిటీ తెలుగుశాఖలో ఆచార్య సాయి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో 'తెలుగు కవిత్వం–పర్యావరణ స్పృహ' అన్న అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశాడు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

ప్రత్యేక అధికారి అబ్దుల్ హమీద్



మాట్లాడుతున్న అబ్దుల్ హమీద్

చేర్యాల(సిద్దిపేట): మున్సిపల్ పరిధిలో వంద శాతం పన్నులు వసూలు చేయడంతో పాటు ట్రేడ్ లైసెన్సులు జారీ చేయాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులు, ప్రజలకు అందుతున్న సేవలు, ఇప్పటి వరకు వసూలు చేసిన పన్నులపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఇంటి, నల్లా పన్నులు వసూలు చేయాలని సూచించారు. ప్రతి వ్యాపారస్థుడు ట్రేడ్ లైసెన్సు తీసుకునేలా చూడాలని చెప్పారు. సమావేశంలో కమిషనర్ ఎస్.నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘం ఫిర్యాదు



ములుగులో ఫిర్యాదు చేస్తున్న రెడ్డి సంఘం నేతలు

ములుగు(గజ్వేల్): వరంగల్‌లో ఇటీవల జరిగిన బీసీ సభలో రెడ్లపై అనుచిత వాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలంటూ మండల రెడ్డి సంఘం నాయకులు కుంట కర్ణాకర్ రెడ్డి, ఏనుగు బాపురెడ్డి, సీహెచ్ బాల్‌రెడ్డి తదితరులు మంగళవారం ములుగు స్టేషన్‌లో ఎస్‌ఐ విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలన్నారు. సంఘం నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

రెడ్డి సమాజంపై అసభ్యకరంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వర్గల్ మండల రెడ్డి సంఘం నాయకులు గౌరారం సర్కిల్ కార్యాలయంలో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. సంఘం నాయకులు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం

దుబ్బాకటౌన్: మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని ఎఫ్ఎస్‌టీపీ, నర్సరీ, చేర్వాపూర్‌లోని పట్టణ ప్రకృతి వనంతో పాటు, అక్కడ చేపట్టిన పారిశుధ్య పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక మహిళా గ్రూపులకు రూ.9 కోట్ల రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు నర్సరీలను నిర్వహించుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. మేనేజర్ శ్రీనివాస్, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మెప్మా సీఓ రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

◆ నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు తమలోని నైపుణ్యాన్ని చాటినపుడే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమలా క్రిస్టియాన అన్నారు. ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో వారం రోజులుగా కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఉపాధి శిక్షణ మంగళవారంతో ముగిసింది. ప్రతిభ చాటిన విద్యార్థినులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ లక్ష్మి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు, అధ్యాపకులు మురళీధర్, సుజాత, సరోజ, అర్చన, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

◆ ముసాయిదా ఓటరు జాబితాపై సమీక్ష

కొమురవెల్లి(సిద్దిపేట): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస వర్మ ముసాయిదా ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించిన ఓటరు జాబితాపై చర్చించారు.

◆ వాహనదారులకు అవగాహన

సిద్దిపేటకమాన్: వాహనదారులు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఆటో డ్రైవర్లు, వాహనదారులకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. లైసెన్స్ లేకుండా ఆటోలు నడిపితే రూ.7,500 జరిమానా విధించినట్లు తెలిపారు.

◆ బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వం

మిరుదొడ్డి(దుబ్బాక): గారడీ సర్వేలతో సీఎం రేవంత్ ప్రభుత్వం బీసీలను మోసం చేయాలని చూస్తోందని బీసీ ఐక్య వేదిక నాయకులు మండిపడ్డారు. మంగళవారం మిరుదొడ్డిలో వారు మాట్లాడుతూ.. తెలంగాణలో 60శాతం ఉన్న బీసీలను కేవలం 46శాతంగా చూపించడం చూస్తే స్థానిక ఎన్నికల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, బాల్‌రాజు, సత్యనారాయణ, భైరయ్య, భిక్షపతి, నారాయణ, వెంకట్, సత్తయ్య, రాధాకృష్ణ, చంద్రమౌళి, అంజయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఘనంగా పెద్దమ్మ కల్యాణోత్సవం

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని నవీనగర్‌లో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయ ప్రతిష్ఠోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం పోశారు. విగ్రహదాత జగదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ బుద్ధ జ్యోతిమహేందర్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలయ్య, కనకయ్య, శేఖర్, బాలకృష్ణ, నర్సింహులు, కరుణాకర్, కార్తీక్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

◆ వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

గజ్వేల్‌రూరల్: వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని, పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అన్నారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.